క్లుప్తంగా

వాహనాల తనిఖీ



పాన్‌గల్: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా సోమవారం సాయంత్రం మండలంలోని కొత్తపేట స్టేజీ సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వేణు మాట్లాడుతూ వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాల తనిఖీ సమయంలో వాహనానికి సంబంధించిన అన్ని ధృవ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఉంచుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున నగదు తీసుకెళ్లే సమయంలో దానికి సంబంధించిన పూర్తి ఆధారాలను చూపాలని కోరారు. నిబంధనలు పాటించని వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆత్మకూర్: ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గాంధీచౌక్‌లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా వాహనాల్లో నగదు తరలింపు, డ్రంక్‌డ్రైవ్, హెల్మెట్లు, ఆర్సీ, లైసెన్సులు పరిశీలించారు. ఎన్నికల నియమావళి, ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచించారు.

హైదరాబాద్ తరలిన దివ్యాంగులు



అమరచింత: నెలకు రూ.పది వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు మండల దివ్యాంగులు తరలివెళ్లారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించాలని, 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం ప్రతి ఒక్క దివ్యాంగుడు ప్రభుత్వాలతో పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రభుదాస్, కళానందం, నాగరాజ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత



కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి సమీపంలో గల దత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కోటిలింగాల ప్రతిష్ఠ, ధ్యాన కేంద్రం, పంచలోహ లింగం నిర్మాణానికి మదనాపురం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి, మాజీ ఎంపీటీసీ సభ్యులు టీసీ నాగన్న, అనురాధ దంపతులు తమ కుమారుడు వినయ్‌యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా రూ.27,116 విరాళాన్ని ఆలయ నిర్వాహకులు శేఖరయ్యకు అందజేశారు. ఆలయంలో జరుగుతున్న పుణ్య కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని నిర్వాహకులు కోరారు.

ఉద్యోగాలు సాధించిన దంపతులకు సన్మానం



కొత్తకోట: ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో కొత్తకోటకు చెందిన స్వాతి, భానుప్రకాష్ ఉద్యోగాలు సాధించారు. స్వాతి సివిల్ కానిస్టేబుల్‌గా, భానుప్రకాష్ ఫైర్ కానిస్టేబుల్‌గా ఎంకయ్యారు. ఉద్యోగాలు సాధించిన దంపతులను సోమవారం సగర యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో మంచి పేరు తీసుకొచ్చి రానున్న రోజుల్లో ఉన్నత స్థానాలను పొందాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వినోద్‌సాగర్, నరేందర్‌సాగర్, ఆర్టీఏ ఏజెంట్ యాదయ్యసాగర్, ఆంజనేయులు, సురేష్, కురుమూర్తి, శ్రీనివాసులు, రమేష్, శ్రీరాములు, రాములు తదితరులు ఉన్నారు.

బతుకమ్మ చీరలకు నిప్పు

కొల్లాపూర్ రూరల్: మండలంలోని చుకాయపల్లిలో సోమవారం బతుకమ్మ చీరలు మహిళలకు పంపిణీ చేశారు. చీరలు నాణ్యతగా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ చీరలకు నిప్పు పెట్టి ఆందోళన చేశారు.



కనులపండువగా శివాజీ రథయాత్ర



ఆత్మకూర్‌లో ఛత్రపతి శివాజీ రథయాత్ర చేస్తున్న హిందువులు

ఆత్మకూర్: ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగి 350 ఏళ్ల గడుస్తున్న సందర్భంగా స్వామీజీలు, గురువులు, మాతాజీలు చేపట్టిన రథయాత్ర సోమవారం ఆత్మకూర్‌కు చేరుకుంది. స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రముఖ స్వామీజీలు కల్కీభగవాన్‌బాబా, కొడిల్యాబాబా, హిమాలయబాబా హితబోధ చేశారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి కొందరు సనాతన ధర్మాన్ని విస్మరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సనాతన ధర్మం మన జీవన విధానం అని, దాన్ని విడిచిపెట్టొద్దని యువతకు సూచించారు. హిందూ ధర్మం యొక్క గొప్పదనాన్ని వివరించారు. అనంతరం వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్, బీజేపీల ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల గుండా శివాజీ మహారాజ్ రథయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో అశ్విన్ కుమార్, నాగేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజు, బాలకృష్ణ, శేషు, చందు, రఘు, ఆదర్శ్ ఉన్నారు.

అమరచింత: ఛత్రపతి శివాజీ మహారాజ్ మహా రథయాత్ర సోమవారం పట్టణానికి చేరుకోవడంతో హిందువులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులతో మునీశ్వరులు, సన్యాసులకు పూలమాలలతో సత్కరించారు. పట్టణంలోని పుర వీధుల గుండా రథయాత్రను నిర్వహించారు. నాడు హిందూ ధర్మ పరిరక్షణ కోసం శివాజీ మహారాజ్ చేసిన పోరాటాలు మరుమలేమన్నారు. స్వరాష్ట్ర ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని, సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని రథయాత్రలో పాల్గొన్న మునీశ్వరులు పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మతో పాటు హిందూధర్మ ప్రచార సమితి సభ్యులు, భవానీమాత భక్తులు పాల్గొన్నారు.



అమరచింతలో శివాజీ మహారథయాత్రలో పాల్గొన్న మహిళలు

అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో ‘గృహలక్ష్మి’



అమరచింతలో రాస్తారోకో చేస్తున్న కిష్టంపల్లి గ్రామస్తులు

అమరచింత: అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటిని మంజూరు చేయలేదని, అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇళ్లను మంజూరు చేయడం ఏమిటని కిష్టంపల్లి మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈమేరకు అమరచింత ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కిష్టంపల్లికి చెందిన గృహలక్ష్మి పథకం దరఖాస్తుదారులు ధర్నా నిర్వహించారు. ఈ వ్యవహారంపై తమకు ఎలాంటి సంబంధం లేదని అధికారులు చెప్పడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలంటూ దరఖాస్తుదారులు మరికల్–ఆత్మకూర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈమేరకు గ్రామస్తులకు మద్దతుగా బీజేపీ నాయకులు పాల్గొని పేదలకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించమని భీష్మించి కూర్చున్నారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు హరీష్, మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గృహలక్ష్మి పథకం కోసం 74 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో కేవలం అన్ని వసతులు ఉండి ఇంటితో పాటు కారు, బంగ్లా, ట్రాక్టర్, వ్యవసాయ పొలాలు ఉన్న వారికి ఎంపిక చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల కనుసన్నలలో అధికారులు అర్హులకు కాకుండా బీఆర్ఎస్ వారికి ఇళ్లను మంజూరు చేశారని ఆరోపించారు. సమగ్ర విచారణ చేయకుండానే పంచాయతీ కార్యదర్శి దాసు ధనికులకు ఇళ్లను అంటకట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఆత్మకూర్‌లో ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న తిప్పడంపల్లి గ్రామస్తులు

కార్యక్రమంలో నర్సింహ, ఆంజనేయులు, చంద్రప్ప, రఘు, రవి, కుర్వ వెంకటమ్మ, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి ఇవ్వాలి

ఆత్మకూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకంలో నిజమైన అర్హులకు తీరని అన్యాయం జరిగిందని, అధికార పార్టీకి చెందిన వారికే ఇళ్లు మంజూరు చేశారని తిప్పడంపల్లి గ్రామస్తులు ఆరోపించారు. దీనిపై సోమవారం తిప్పడంపల్లిలో సర్పంచ్ బుచ్చన్నతో వాగ్వివాదానికి దిగారు. అనంతరం ఆత్మకూర్‌లో ఎంపీడీఓ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. అలాగే మండలంలోని రేచింతలకు చెందిన లబ్ధిదారులు కలెక్టరును కలిసి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బాల్‌రాజు, శంకర్, శాంతన్న, రాజు, తిరుపతి, శివ, రేచింత శ్రీను, మన్యం, బాలయ్య, అంజనేయులు, మహేష్, రాములు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చిన్నంబావి: మండలంలోని లక్ష్మీపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నెపు జయరాంరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. అనంతరం భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన విజయం కోసం ప్రతి ఎన్నికల్లో అహర్నిషలు కష్టపడి పని చేసేవారని, ఇటువంటి వ్యక్తిని కోల్పోవడం తనకు, పార్టీకి తీరని లోటని వాపోయారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కృష్ణప్రసాద్ యాదవ్, రామచంద్రారెడ్డి, రంజిత్‌కుమార్, బీచుపల్లి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

ఆర్థికసాయం

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పోతుగుడి నరసింహ మృతి చెందాడు. మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సిరివాటి మసికొండ, విభూది ఎల్లయ్య, ఉమ్మల శాంతయ్య, నరసింహ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం



అమరచింతలో మాట్లాడుతున్న ప్రభాకర్



వనపర్తిలో..

అమరచింత: సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలతో రాజీ లేని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని, మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన ఏరియల్స్‌తో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని చావిడి వరండాల్లో సోమవారం రెండో రోజు మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఎమ్మార్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలన్నారు. నెలకు రూ.21 వేల వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, హరికృష్ణ, తిప్పన్న, సునీల్, నాగరాజ్, కాకిశ్రీను, మహేందర్, నాగమ్మ, మాధవి తదితరులు పాలల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) కార్మికులు సోమవారం వనపర్తి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సమస్యలను సానుకూలంగా పరిష్కరించకపోతే మంగళవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. యాదగిరి, గడ్డం కురుమయ్య, సురేందర్, బాలు, శాంతయ్య, నరేష్, కృష్ణయ్య, వెంకటమ్మ, చిట్టెమ్మ, భగవంతు, లక్ష్మయ్య, నాగరాజు, కొండయ్య, కృష్ణయ్య, చంద్ పాల్గొన్నారు.

బీఎల్‌ఓలు నిబంధనల మేరకు పనిచేయాలి

వీపనగండ్ల: ఎన్నికల నియమావళిని అనుసరించి గ్రామాల్లో బీఎల్‌ఓలు పనిచేయాలని తహసీల్దార్ వరలక్ష్మి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి బీఎల్‌ఓల సమావేశం నిర్వహించారు. గ్రామాలలో 80 సంవత్సరాలు నిండిన వృద్ధులతో పాటు దివ్యాంగుల ఓటర్‌ల లిస్ట్‌ను తయారు చేసి ఉంచుకోవాలని బీఎల్‌ఓలను ఆదేశించారు. ఓటర్ జాబితాలో డబుల్, మరణించిన వారి వివరాలు తొలగించాలన్నారు. ఎన్నిక నిబంధనలు దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పార్టీలకు అతీతంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, జూనియర్ అసిస్టెంట్ రఘు, బీఎల్‌ఓలు సుగుణాబాయ్, కృష్ణమ్మ, చంద్రకళ, పారిజాత, సువర్ణ, కమల, మాధవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంలకు అవగాహన

పాన్‌గల్: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు యూడైస్, ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్‌సీ)పై సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ యూడైస్‌లోని వివరాలను యాప్‌లో పొందుపర్చడం, ఎఫ్ఆర్‌సీ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు వివరాలను జిల్లా, రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షించే వీలుంటుందన్నారు. ఆయా వివరాల నమోదు, విద్యార్థుల ముఖ గుర్తింపు యాప్‌లో నమోదు తదితర అంశాలపై హెచ్‌ఎంలకు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీరాములు, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి మట్టి సేకరణ

వనపర్తి టౌన్: మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఆరు వార్డుల్లో ఇంటింటి నుంచి బీజేపీ నాయకులు మట్టి సేకరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణ మాట్లాడుతూ... స్వాతంత్ర్య పోరాటం ఎంతో మంది వీరులు అమరులయ్యారని, వారి ప్రాణాత్యాగానికి గుర్తుగా పార్లమెంట్‌లో వారి పేరు మీద మొక్కలు నాటాలని ప్రధాన మంత్రి మోదీ పిలుపునివ్వడంతో ఇంటింటి నుంచి మట్టి సేకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కుమారస్వామి, కృష్ణగౌడ్, మధురెడ్డి, నవీన్, కుమార్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేసింది ఏమిలేదు


పెబ్బేరు రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రానికి చేసింది ఏమి లేదని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ విమర్శించారు. ఆయన సోమవారం మండలంలోని రంగాపురంలో మాట్లాడుతూ యువకులను, ఉద్యోగస్తులను సీఎం కేసీఆర్ నిలువునా మోసం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మాట తప్పి, ఉప ఎన్నికల్లో దళితుల కుటుంబాలకు ఎలాంటి షరతులు పెట్టకుండా రూ.పది లక్షలు ఇస్తానని చెప్పిన మాట నిలబెట్టుకోలేదన్నారు. కార్యక్రమంలో మండల బీజేపి అధ్యక్షులు భగవంతుయదవ్, ప్రధాన కార్యదర్శి మొగిలి రఘు, నరసింహ్మాగౌడ్ పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు



ఖిల్లాఘనపురం: అక్రమంగా సారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసుమోదు చేసిన ఘటన ఖిల్లాఘనపురం మండలం సల్కెలాపురంతండాలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సల్కెలాపురం పంచాయతీలోని తండాకు చెందిన భీమ్లానాయక్ అక్రమంగా సారా విక్రయిస్తుండటంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు తండాకు వెళ్లి తనిఖీ చేశారు. దీంతో భీమ్లా నాయక్ ఇంట్లో 3 లీటర్ల సారా లభించింది. సారాను స్వాధీనం చేసుకున్న పోలీసులు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

బీటీ రోడ్డుకు భూమిపూజ



కొత్తకోట రూరల్: నాటవెల్లితండా నుంచి ఓట్లంపూడితండా మీదుగా నాచారంపేట వరకు రూ.3.40కోట్ల వ్యయంతో నూతనంగా వేయనున్న బీటీ రోడ్డు పనులకు సర్పంచ్ దేవి భూమిపూజ చేశారు. అదేవిధంగా నాటవెల్లి జాతీయ రహదారి 44 నుంచి ఊరగట్టు తండా వరకు రూ.2.40కోట్ల వ్యయంతో వేయనున్న బీటీ రోడ్డు పనులకు సర్పంచ్ ఎద్దుల లావణ్య భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎద్దుల నాగేష్, లక్ష్మణ్‌నాయక్, మంగ్యానాయక్, మంగమ్మ ఉన్నారు.

‘లోఓల్టేజీ’తో తప్పని ఇబ్బందులు



రోడ్డుపై బైఠాయించిన రైతులు, కాంగ్రెస్ నాయకులు

చిన్నంబావి: మండలంలోని చెల్లపాడు, కాలురు, అయ్యవారిపల్లి, వెల్టూరు గ్రామాల్లో లోఓల్టేజీ సమస్యతో మోటార్లు కాలిపోతూ రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారం రోజుల నుంచి త్రీఫేజ్ కరెంట్ లేకపోవడంలో రైతులతో కలిసి జటప్రోల్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. అనంతరం మూడు గంటలకు పైగా పెబ్బేరు–కొల్లాపూర్ రోడ్డును దిగ్బంధించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జూపల్లి మాట్లాడుతూ త్రీఫేజ్ కరెంట్ ఇవ్వకుండా అధికారులు తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం, మంత్రులేమో 24గంటల ఉచిత విద్యుత్ అని ప్రగల్భాలు పలకడం ఎందుకని ప్రశ్నించారు. లోఓల్టేజీ సమస్యతో రైతుల మోటార్లు కాలిపోతుండడంతో పంటలు ఎండుతున్నాయని, దీనికి ప్రభుత్వమే కారణం అన్నారు. రైతులు మూడు గంటలు పైగా ధర్నా చేస్తుంటే ఒక్క అధికారి కూడా రాకపోవడం బాధాకరమన్నారు. ఇంకా రెండు నెలలు మాత్రమే సమయం ఉందని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ప్రభుత్వం రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తక్షణమే లోఓల్టేజీ సమస్యను పరిష్కరించకపోతే భారీ స్థాయిలో రైతుల పక్షన పోరాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్‌రావు, బీచుపల్లి యాదవ్, చిన్నంబావి సర్పంచ్ రంజిత్‌కుమార్, బాలు, ఆకుల నారాయణ, వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ, వడ్డెమాన్ బిచ్చన్న, గంగరి శ్రీనివాసులు, జగదీష్, సుదర్శన్‌రెడ్డి, ఉమేస తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యం



అభివాదం చేస్తున్న నాయకులు

అమరచింత: అమరచింతను రెవెన్యూ డివిజన్ చేయాలంటూ అఖిల పక్ష పార్టీలతో కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందని, అమరచింతకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వానికి వివరించనున్నట్లు రెవెన్యూ డివిజన్ సాదన సమితి పేర్కొంది. సోమవారం పట్టణంలోని సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ నాయకులు అఖిల పక్షంగా ఏర్పడి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈనెల 11న పట్టణంలోని పద్మశాలి భవన్‌లో రెవెన్యూ డివిజన్ సాదన సమితి సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జీఎస్ గోపి, నరాల నారాయణ, భాస్కర్, తౌఫిక్, పోసిరిగారి విష్ణు, ప్రభుదాస్, బాలస్వామి, కుతుబ్, రాజన్న, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

‘104’ ఉద్యోగులకు న్యాయం చేయాలి



పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో 104 లో పనిచేస్తున్న ఉద్యోగులు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. సోమవారం రాష్ట్ర సీఐటీయూ నాయకులు విజయవర్ధన్‌రాజు శిబిరంలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మణెమ్మ, ప్రశాంతి, శిరీష, రామకృష్ణ, సురేష్, సురేందర్‌గౌడ్, నారాయణ, శ్రీను, శ్రీనివాస్, ప్రదీప్, కుమార్ పాల్గొన్నారు.

‘రవాణా సౌకర్యం లేకున్న ఉత్తరం అందుతది’



పర్వతాపురం సర్పంచ్‌కు ఖాతా బుక్‌ను అందిస్తున్న పోస్టు అధికారులు

వనపర్తి టౌన్: ఎలాంటి రవాణా సౌకర్యం, మౌలిక సదుపాయాలు అందుబాటులో లేని మారుమూల గ్రామాలకు కూడా తపాలా శాఖ సందేశాన్ని చేరవేస్తుందని పోస్ట్ మాస్టర్ శివకుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పురాతన పద్ధతులతో పటిష్టంగా అన్ని సేవలు అందిస్తూ, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అవసరాల నిమిత్తం ప్రతి ఒక్క సేవను సులభంగా అందిస్తుందన్నారు. తపాలా సేవలు గడపగడపకు అందేలా కొత్తకొత్త స్కీమ్‌లను ప్రవేశ పెట్టిందని, అందులో భాగంగా చిన్న మొత్తాల పొదుపు, నెలవారీ ఆదాయం స్కీం, ఆడపిల్ల పుడితే సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) తపాలా జీవిత బీమా, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం, సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఆధార్ సర్వీస్, ఉత్తరాల బట్వాడా, స్పీడ్ పోస్ట్ సర్వీస్, ఆయుష్మాన్ భారత్ పథకం, ట్రైన్ టికెట్ బుకింగ్ సర్వీస్, బస్ టికెట్ బుకింగ్ సర్వీస్, పీఎం శ్రమ యోగి మాన్‌దిన్‌పథకం, తదితర సేవలను ఇంటి దగ్గరికి చేరుస్తున్నట్లు తెలిపారు. ఈనెల 13వ తేదీ వరకు తపాలా వారోత్సవాలు ఉంటాయని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

తపాలా సేవలు వినియోగించుకోవాలి

ఖిల్లాఘనపురం: కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ పోస్టు ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్ అన్నారు. ప్రతి ఇంటికీ తపాలా శాఖ సేవలు అందించే ఉద్దేశ్యంతో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని మండలంలోని పర్వతాపురంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచు నిర్మల, సుదర్శన్, వెంకట్‌రెడ్డి, బుచ్చయ్య, అంజనేయులు, వినోద్ దేవిజా, బాల్‌రాజు, గోపాల్, ఘని, రామకృష్ణ, రాజేష్, గోపి పాల్గొన్నారు.

మహనీయుల సేవలు మరువలేనివి



వనపర్తిలో చేగువేరా, కాన్షీరాం చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: విప్లవాల జ్ఞాన తోట, యువతరానికి స్ఫూర్తిదాత చేగువేరా, బహుజన హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన మాన్యవార్ కాన్షీరాం సేవలు మరువలేనివని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. సోమవారం చేగువేరా 56వ, కాన్షీరాం 17వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వారి చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా బీఎస్పీ ఆధ్వర్యంలో కాన్షిరాం, సీపీఎం ఆధ్వర్యంలో చేగువేరా చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. గిరిరాజాచారి, గంధం నాగరాజు, గద్వాల కృష్ణ, వెంకటస్వామి, రాముడు, సుమన్ యాదవ్, బాలు, వికాస్, రాము, పునీత్‌కుమార్, శ్రీకాంత్, సురేష్, భరత్ ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



మదనాపురం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం వివిధ మండలాలకు సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను జెడ్పీటీసీ కృష్ణయ్యయాదవ్, బీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌నారాయణ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆర్థిక పురోగతికి అనేక విధాలుగా తోడ్పాటు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌కుమార్, మార్కెట్ చైర్మన్ శ్రావణ్‌కుమార్ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, జిల్లా రైతుబంధు సభ్యుడు రవీందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరిగిన చోటే ఆరోపణలు



వనపర్తిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీధర్



వెంగళాయిపల్లిలో భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

వనపర్తి టౌన్: అభివృద్ధి జరుగుతున్న చోటే తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తారని, మంత్రి నిరంజన్‌రెడ్డి వనపర్తిలో ఏ రాజకీయ నాయకుడు చేయని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక పోతున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఎద్దేవా చేశారు. మంత్రి చేస్తున్న అభివృద్ధి ప్రజల కోసమేననే సత్యాన్ని గ్రహించాలని, మిడిమిడి ఆలోచనతో తప్పుడు ప్రచారం చేయొద్దని హితువు పలికారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైయినేజీ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. మంత్రి నిరంజన్‌రెడ్డి సీఎం స్పెషల్ డెవలప్‌మెంట్ ద్వారా విడుదల చేసిన రూ.50లక్షలతో పనులను ప్రారంభించినట్లు తెలిపారు. అదే విధంగా బాలుర డిగ్రీ కళాశాల కంపౌండ్ నిర్మాణానికి సైతం భూమిపూజ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రాఘవేందర్, నాయకులు కుమార్, బాబురావు, కాలనీవాసులు రాములు కురుమయ్య, రాంరెడ్డి, సూర్యశేఖర్‌రెడ్డి, బాలస్వామి, కాంతారెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి..

పాన్‌గల్: మండలంలోని వెంగళాయిపల్లిలో ఎస్‌జీఎఫ్ నిధులు రూ.5 లక్షలతో ఏర్పాటు చేసే అంగన్‌వాడీ భవన నిర్మాణానికి సోమవారం సర్పంచ్ అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మదన్‌మోహన్‌గౌడు, ఉప సర్పంచ్ పుష్పవతమ్మ భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్, వార్డు సభ్యుడు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.